

# యాభై ఏళ్ళ ఆంధ్రప్రదేశ్
# వ్యవసాయ సంక్షోభం

డి. నరసింహారెడ్డి

# యాభై ఏళ్ళ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సంక్షోభం

డి. నరసింహారెడ్డి

అనువాదం
**మామిడి భరత్‌భూషణ్**

హైదరాబాద్ బుక్ ట్రస్ట్

ధర : రూ. 20/-

ఆంగ్లమూలం : Half a Century of Travails of Agriculture in Andhra Pradesh, Fifty Years of Andhra Pradesh, 1956-2006, CDRC, Hyderabad, 2006

తొలి ముద్రణ : సెప్టెంబర్, 2008

ప్రతులకు, వివరాలకు : హైదరాబాద్ బుక్ ట్రస్ట్,
ప్లాట్ నెం. 85, బాలాజీనగర్, గుడిమల్కాపూర్,
హైదరాబాద్ - 500 067
ఫోన్ : 23521849
www.hyderabadbooktrust.blogspot.com

ముద్రణ : అనుపమ ప్రింటర్స్, గ్రీన్ వ్యూ, 126 శాంతినగర్,
హైదరాబాద్-28 ఫోన్: 23391364, 23304194

# ఆంధ్రప్రదేశ్‌లో అర్ధ శతాబ్ది వ్యవసాయ సంక్షోభం

విభిన్న రకాల వైవిధ్యాల సముదాయంగా 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. సహజ వనరుల రీత్యా, మౌలిక సదుపాయాల స్థాయి పరంగా, చారిత్రక నేపథ్యంలోను, సంస్థాగత సమస్యల దృష్ట్యా అత్యంత భిన్నమైన ప్రాంతాల కలయికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆవిర్భవించింది. గత యాభై సంవత్సరాలలో కొంత అభివృద్ధి సాధించినప్పటికీ వ్యవసాయ రంగంలో ఈ ప్రాంతీయ వైవిధ్యం, అసమానతలు స్పష్టంగా కన్పిస్తాయి. కోస్తాంధ్రలో డెల్టా పల్లపునేలలు, తూర్పు కనుమల్లో ఎత్తయిన కొండప్రాంతం రాష్ట్ర నైసర్గిక పరిస్థితుల్లో అత్యంత వైవిధ్యాన్ని ప్రదర్శిస్తుంది. మరోవైపు దక్షిణ తెలంగాణ, రాయలసీమలో కరువు ప్రాంతము. రాష్ట్రంలోని నికర సాగునేలలో దాదాపు 40% ఈ కరువు ప్రాంతాలే.

పరిపాలన రీత్యా రాష్ట్రంలో మూడుప్రాంతాలుగా కోస్తా ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణ ఉన్నప్పటికీ వ్యవసాయ నైసర్గిక పరిస్థితుల రీత్యా రాష్ట్రంలో ఏడు జోన్లుగా వర్గీకరిస్తారు. అత్యంత వైవిధ్యమైన సహజ వనరుల పరిస్థితులను పరిపాలనా పరంగా మూడు ప్రాంతాలుగా చూసే విధానం వ్యవసాయ రంగంలోని అభివృద్ధిని విశ్లేషించేందుకు తోడ్పడదు. అలాగే వ్యవసాయ - నైసర్గిక పరిస్థితుల ఆధారంగా ఏడు జోన్ల వర్గీకరణ చాలా పరిమితమైనది. ఈ రెండు వర్గీకరణల పరిమితులను అధిగమించేందుకు విశాలమైన మూడు పరిపాలనాపరమైన ప్రాంతాల్లోని వ్యవసాయ నైసర్గిక పరిస్థితులను ఐదు ప్రాంతాలుగా వర్గీకరించడం సబబుగా ఉంటుంది. ఈ వర్గీకరణ ద్వారా తెలంగాణాలో ఉత్తర తెలంగాణ (NT) దక్షిణ తెలంగాణ (ST), కోస్తా ఆంధ్రలో ఉత్తరకోస్తాంధ్రా (NCA), దక్షిణకోస్తాంధ్రా (SCA), పెద్దగా భిన్నం కాని రాయలసీమను (R.S.) ఒక జోనుగా చూడొచ్చు. ఈ వ్యాసంలో ప్రాంతీయ పరిస్థితుల విషయాలను చర్చించే సందర్భంలో ఈ ఐదు జోన్ల వర్గీకరణను పాటించినాను.

ఈ వ్యాసంలో ఆరు భాగాలున్నాయి. భూకమతాల నిర్మితి, వ్యవసాయ సంబంధాలు, వ్యవస్థాగతమైన కౌలు విధానం సంబంధించిన చర్చ మొదటి భాగంలో కలదు. రెండో భాగంలో సాగునీటి వ్యవస్థ స్వరూపం, ఈ రంగంలోని అభివృద్ధి తీరు తెన్నుల విశ్లేషణ కలదు. పంటల వైవిధ్యసరళి (cropping pattern) విషయాలలో వచ్చిన మార్పుల చర్చ మూడో భాగంలో, రాష్ట్రంలోని వ్యవసాయ ఉత్పత్తి అభివృద్ధిలోని

తీరుతెన్నుల చర్చ నాలుగో భాగంలో ఉంది. గత యాభై సంవత్సరాలలో వ్యవసాయ రంగంలో చోటుచేసుకొన్న మార్పుల నేపథ్యంలో ఏర్పడిన సంక్షోభము, సంక్షోభాన్ని మరింత తీవ్రం చేస్తున్న ఆర్థిక సంస్కరణల చర్చ ఐదో భాగంలో ఉంది. చివరి భాగంలో వ్యవసాయ సంక్షోభాన్ని అరికట్టేందుకు రైతుల దుర్భరస్థితిని రూపుమాపేందుకు చేపట్టాల్సిన ప్రభుత్వ విధానం, చర్యలను చర్చించినాను.



# 1. భూకమతాల నిర్మితి, వ్యవసాయ సంబంధాలు

వ్యవసాయరంగం స్వరూపాన్ని నిర్ధారించడంలో వ్యవసాయ సంబంధాలు, భూకమతాల నిర్మితి కీలక పాత్ర వహిస్తాయి. భూ సంస్కరణ కార్యక్రమం, అమలులో అనేక పరిమితులున్నప్పటికీ, రాష్ట్రంలోని వ్యవసాయ సంబంధాలను గణనీయంగ మార్చింది. ఆంధ్రప్రదేశలోని తొలి భూసంస్కరణ కార్యక్రమం రెండు భిన్నమైన పాలన చరిత్రల నిలయం. ఆంధ్ర ప్రాంతంలో మద్రాసు ప్రెసిడెన్సీ పాలనకు సంబంధించినవైతే, తెలంగాణలోని తొలి భూసంస్కరణలు నిజాం పాలనలో భాగమైనవి. ఆంధ్రప్రదేశ్‌లోని భూసంస్కరణలు, మొత్తం దేశంలో లాగే, ప్రధానంగా మధ్యవర్గాల నిర్మూలన (abolition of intermediaries) కౌలు విధానంలో సంస్కరణ, భూపరిమితి (land ceiling) చట్టాలు, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలు.

మధ్యవర్గాల నిర్మూలన విషయంలో! స్వాతంత్ర్యం వచ్చిన సంవత్సరకాలంలోనే మద్రాసు ఎస్టేట్స్ (అబాలిషన్ అండ్ కన్వెర్షన్ ఇంటూ రయత్వరి) చట్టం 1948 ఆంధ్ర ప్రాంతంలోని మధ్యవర్గాలను నిర్మూలించడమే కాక భూకమతాలన్నింటిని రైత్వారి విధానంలోకి మార్చింది. తెలంగాణ ప్రాంతంలో అబాలిషన్ ఆఫ్ జాగిర్దారి చట్టం 1949 ద్వారా జాగిర్దార్ల కౌలు విధానం అంతమైంది. హైదరాబాద్ టెనెన్సీ అండ్ అగ్రికల్చరల్ లాండ్స్ చట్టం 1950 ద్వారా కౌలు విధానంలో సంస్కరణలలోని 6 లక్షల కౌలుదార్లు రక్షణ పొందారు. మొత్తం సాగుబడి భూమిలో ఇది దాదాపు 33% కావడం వల్ల ఈ చట్టం ఎంతో ప్రగతిశీలమైందిగా భావిస్తారు. ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియాస్) టెనెన్సీ చట్టం 1956 ద్వారా కౌలు చేసే రైతుకు రక్షణ కల్పిస్తూ కేవలం చట్టం నిర్దేశించిన పరిస్థితుల్లో మాత్రమే కౌలు భూమి నుంచి రైతును దూరం చేయవచ్చు. దీని పర్యావసానంగా అనధికార కౌలు రైతులు, కౌలు విధానం ఏర్పడింది. అదృశ్యకౌలు విధానం మొదలైంది.

1961 లో వచ్చిన భూ పరిమితి (సీలింగ్) నియంత్రించే తొలి చట్టాలు, దేశంలోని మిగితా రాష్ట్రాల్లో లాగానే ఘోరంగా విఫలమైనాయి. దశాబ్దకాల వైఫల్యం తర్వాత వచ్చిన 'జాతీయ మార్గదర్శక సూచనల ఆధారంగా 'ఆంధ్రప్రదేశ్ (సీలింగ్ ఆన్ అగ్రికల్చరల్ హోల్డింగ్) చట్టం 1973' మరొక ప్రయత్నంగా చెప్పొచ్చు. దాదాపు 20 లక్షల ఎకరాలు మిగులు, భూపరిమితికి మించిన భూములు అని అంచనాలుండగా కేవలం 7.9 లక్షల ఎకరాలు మాత్రమే ఈ చట్టం కారణంగా మిగులుగా నమోదయింది. అందులో 6.47లక్షల

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=744**

* * *